Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

ప్రజాభూమి **కావలెను** ప్రజాభూమి

లోకల్ RNI కలిగి అక్రిడేషన్ కు అన్ని అనుమతులతో ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు అనంతపురం జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, శ్రీసత్య సాయి జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, కదిరి,పుట్టపర్తి, మడకశిర, పెనుకొండ, రాప్తాడు,రాయదుర్గం, కళ్యాణ దుర్గం,ఉరవకొండ, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్
95021 16677

అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 | సంచిక:305 | మంగళవారం | ఆగష్టు 05, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.02 | Issue No.305 | Tuesday | 05 August 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# ఇంకేమని ప్రశ్నించాలి...?
# ఇంకెలా ప్రశ్నించాలి...?

ఇంత నిస్సిగ్గుగా నిర్మాణాలు చేయిస్తుంటే...
ఇరుకు సందుల్లో ఎలా అలా..
స్కూటర్ కూడా పోదు.. అంతస్తులు మాత్రం పైకి లలేస్తుంటే...
అనుమతులు వారు తీసుకోవడం లేదా...
ఇవ్వడానికి మీకు మనస్సు రావడం లేదా...
కార్పొరేషన్ ఖజానా నిండితే మీకు కడుపుఉబ్బరం వస్తుందా ..
మీ కడుపు కోసం ఎన్ని కక్కుర్తి పనులైన చేస్తారా...

టిపిఓ అంటే నిజమైన నిర్వచనం ఇస్తున్నారుగా...
మురళీ గౌడా...ఏమిటీ అక్రమ గోడలు...!
వసంతమా...ఏమిటీ సందుల్లో స్లాబ్ లు...!
అయ్యా బోస్ ఏమిటీ బిల్డింగ్స్...
సిటీ ప్లానరా ఈ చిత్ర విచిత్రాలు చూడరా... చూడలేరా...
ఆహా ఈ అందమైన నిర్మాణాలకు నియంత్రనే లేదా...

(రామమోహన్ రెడ్డి)

నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందాన నాలుగు రూపాయలకోసం కనీస న్యాయసూత్రాలను కూడా నడీ వీదిలో అంగడి సరుకు చేసి సందు గొందుల్లో స్కూటర్ కూడా పోలేక పోయినా చక్కటి అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చి అన్యాయం కు పాల్పడుతున్న తప్పుడు అధికారులను ఇంకేమని ప్రశ్నించాలో..ఇంకెలా ప్రశ్నించాలో అర్థం కావడం లేని పరిస్థితి అంతర్జాతీయ రాజధాని అమరావతి కి అనుసంధానంగా ఉన్న బెజవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చోటు చేసుకోవడం సిగ్గుచేటు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే 38వ డివిజన్ విద్యాధర పురం నియర్ డోర్ నెంబర్1-1/726a స్మార్ట్

మిగతా 2లో..

## అక్షరాల లచ్చ ఇచ్చుకుంటున్నది నిజమేనా..?

ఆ కనిపించని ...వినిపించని వాయిసంటే
అంత భయమెందుకు...
అవినీతి ప్రసాదాలు అలవాటు చేసాయా...!
ఆ అవినీతి తిమింగలాలు పోయాక అమ్మామ్మా సెట్ చేసిందెవరు...!
ప్రజాసంబంధాలా వారికి ఉన్న ప్రత్యేక అభిమానమేమిటో...
అంటే అంత అవినీతి జరుగుతుందా...
అసత్యానికి ఎంత.. అబద్ధపు రాత కెంత...
టిపిఓ లెందుకు అంత తడబడుతూ ఉన్నారో...
ఓహో తమ తప్పులెన్నో తెలుసు కాబట్టి కాబోలు..
అయితే అందుకు చెల్లించుకుంటున్నారు మూల్యం...
ఇదంతా నిజము కాదుగా సుమీ..
ఇవన్నీ నిజాలైతే ఇక ప్రజాస్వామ్యం కాదు...అంతా అవకాడ పచ్చడేమో...
అయ్యో ప్రజాస్వామ్యమా ఏమిటే ఈ వినాశనం...
ఇక ప్రజాపాలన అంటే పచ్చడి మెతుకులేనా...
ఇది ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమే...
ఏమిటా లచ్చల కథ... ఎక్కడిది ఈ కథ...

పూర్తి వివరాలు రేపటి సంచికలో



## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు
ప్రతీ విభాగానికి ఓ ఇండికేటర్ ఉండాలి.. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలం
నీతి ఆయోగ్ తరహాలో ప్రణాళికా విభాగం డ్రైవ్ చేయాలి
ఆగస్టు 15 నుంచి ఆన్ లైన్లో 700 ప్రభుత్వ సేవలు
రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి

మిగతా 2లో..



## ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను -మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోని లోని మున్సిపల్ నెహ్రూ మెమో రియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా 'నో అడ్మిషన్' అంటూ బోర్డు పెట్ట డం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో ఈ విద్యా సంవత్సరంలో

మిగతా 2లో..

## అన్ని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి



స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కోసం స్వయంగా సీఎం చంద్రబాబు
ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు
ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరుకు లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా ఏపీని మారుస్తాం
గత ప్రభుత్వంలో దెబ్బతిన్న సంబంధాలను సరిచేసేందుకు సీఎం సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడారు
అమరావతి నిర్మాణంలో టెక్నికల్ సపోర్ట్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకొచ్చింది
పొంగూరు నారాయణ, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఈ ఏడాది డిసెంబర్ చివరకల్లా రాష్ట్రాన్ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు... స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో IEC, కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు... అనంతరం మీడియాతో మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు...చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలన్నారు...


మిగతా 2లో..

# ఆహా పాటకెంత పాడుకాలమొచ్చెనే...

జానకమ్మ ఏమిటమ్మా ఇది...
చూసావమ్మా ఈ చిల్లర వేషాలు...
ఎందుకమ్మ ఆ పాటలు అలా పాడావు..
ఇక్కడి కొస్తే ఎలా పాడాలో నేర్పేదెరుగా...
హే ప్రభు నీ మనసెంత గొప్పదో గా...
ఎవరిని ఎలా ఏ విదంగా దోచుకోవాలో తెలిసిందే కదా..
ఓరి నీ వేసాలు చూసి ఉలవపాడు ఉలిక్కిపడి పోయే గా...
ఈ పాటలు వింటుంటే పుట్టిన పుండు కూడ అలానే కరిగి పోతుందేమో...
ఓ మహానటి ఈ మహానటనలు చూడలేక పోతివే...
పాటలంటే అంత లోకువ అయ్యనా...
సిగ్గనిపించడం లేదా... అసలు సిగ్గే లేదా..
చీత్కారం వేస్తోంది గా ఈ చెండాలం చూస్తుంటే...
మీ పాటవిని పరవశించి పోవాలో ...పారిపోవాలో తెలియక ..
ప్రేక్షకులెంత పాపం చేసుకున్నారో...
నీలి మేఘాలు కూడా నల్లబడి పోయేనేమో..
ఓ కలామ తల్లి కన్నీరు కార్చకే...
ఏమిటీ పోగాలం... ఎందుకింత పపాడుకాలం ...

(ఇది ఒక పాడుబడ్డ కోటలో జరుగుతూ ఉన్న కథ...)

అవును, "సంగీతానికి రాళ్లు కూడా కరుగుతాయి" అనేది ఒక సామెత, ఇది సంగీతం యొక్క శక్తిని సూచిస్తుంది. ఇది నిజంగా రాళ్లను కరిగించగలదని కాదు, కానీ సంగీతం యొక్క ప్రభావం ఎంత గొప్పగా ఉంటుందో చెప్పడానికి ఈ సామెతను ఉపయోగిస్తారు. సంగీతం మనుషుల మనస్సులను, భావోద్వేగాలను ప్రభావితం చేస్తుంది, మరియు కొన్నిసార్లు వాటిని శాంతపరుస్తుంది లేదా ఉత్తేజపరుస్తుంది. సంగీతం అనేది ఒక శక్తివంతమైన కళారూపం, ఇది ప్రజల మనస్సులను, భావోద్వేగాలను ప్రభావితం చేస్తుంది.



ప్రజాభూమి

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు" అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరాడలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

# సంపాదకీయం

## కేటీఆర్ కు కవిత రాఖీ కడుతుందా?



రాఖీ పండుగ సమీపిస్తున్న వేళ.. కల్వకుంట్ల కవిత, కేటీఆర్ మధ్య బంధం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కవిత మాట్లాడుతూ.. "రాజకీయాలు వేరు, బంధాలు వేరు. ఈ ఏడాది అన్నయ్య కేటీఆర్‌కు రాఖీ కట్టుతాను" అని స్పష్టం చేశారు. అయితే ఆ ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన కొన్ని విషయాలు, ఆ తర్వాత చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆమె మనసులో మాత్రం అసంతృప్తి ఉన్నట్టుగా కనిపిస్తోంది. గతేడాది ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉండటం వల్ల కవిత తన అన్నయ్యకు రాఖీ కట్టలేకపోయారు. ఇప్పుడు ఆమె బయటకు వచ్చి రాజకీయంగా చురుగ్గా ఉన్నప్పటికీ, పార్టీలో ఆమె పరిస్థితి మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఇంటర్వ్యూ తర్వాత రోజునే కవిత తన అన్న కేటీఆర్‌ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడినట్టుగా కనిపించింది. "తీన్మార్ మల్లన్న చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. కానీ మా పార్టీ నాయకులు మాత్రం మౌనంగా ఉన్నారు" అని మీడియా ముందు వ్యాఖ్యానించారు. అంతేకాకుండా పార్టీలోని సీనియర్ నేతలే తనపై కుట్రలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో బీఆర్ఎస్ లోపలి విభేదాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యాఖ్యలు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావుల వైపు ఆమె అనుమానాలు ఉన్నట్టుగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాఖీ వేడుకకు ముందు ఆమె ఇలా పరోక్షంగా విభేదాలను ప్రస్తావించడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చుతోంది.ఇదే సమయంలో బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కవితను ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. "కవిత మేము పట్టించుకోవాల్సినంత నాయకురాలు కాదు. కేసీఆర్ వల్లే ఆమెకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఆమె స్థానిక ఎన్నికల్లో కూడా గెలిచే స్థాయి లేదు" అని ఆయన అన్నారు. దీనిపై కవిత తీవ్రంగా స్పందిస్తూ జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్ లీడర్' అంటూ విమర్శించారు. నల్గొండ జిల్లాలో పార్టీ ఘోర పరాజయానికి ఆయనే కారణమని కూడా ఆరోపించారు. కవిత అభిప్రాయం ప్రకారం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు కేటీఆర్ అనుమతితోనో లేదా ఆయన మెప్పు పొందేందుకో చేస్తున్నట్టుగా ఆమె అనుమానిస్తున్నారు. ఈ రెండింటిలో ఏది నిజమైనా సరే.. అన్న-చెల్లెళ్ల మధ్య అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రాఖీ పండగ రోజున కవిత నిజంగా కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా ఈ రాజకీయ విభేదాల వల్ల వారి బంధం మరింత దూరం అవుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ఆ రోజు వరకు వేచి చూడాల్సిందే.

## ఇంకేమని ప్రశ్నించాలి...ఇంకెలా ప్రశ్నించాలి...?

మొదటిపేజీ తరువాయి

స్కూల్ ఎదురుగా జరుగుతున్న బిల్డింగ్ నిర్మాణ తీరు చూస్తే ఎందుకు ఇలా రాయాల్సి వస్తుందో కనీస పరిజ్ఞానం ఉన్న వారికెవరికయిన అట్లే అర్థమవుతుంది. స్కూటర్ కూడా పోలేని సందులో స్లాబుల మీద స్లాబులు వేస్తుంటే ఆ నిర్మాణాల స్థితిగతులు చూసే సంబంధిత అధికారి బాధ్యత గా వ్యవహరిస్తున్నాడా లేక బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాడా అనేది ఆపై అధికారులు ఒక్కసారి పరిశీలన చేస్తే అర్థం కావచ్చు ననే ధర్మ సందేహం కలుగుతోంది. అసలు అనుమతులు తీసుకోవడానికి నిర్మాణ దారుడికి ఇష్టం లేదా అనుమతులు మంజూరు చేసే వారికి ఇష్టం లేదా అన్నదే ఇక్కడ అంతుచిక్కని ప్రశ్న.

ఒక వేల నిర్మాణ దారుడు అనుమతి తీసుకుంటే కార్పొరేషన్ ఖజానా నిండుతుందే తప్ప తమరి ఖజానాకు చిల్లు పడి కడుపు ఉబ్బరం వస్తుందని బెంగగా ఉందేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లేక పోతే ఇప్పటికే ఉద్యోగ ప్రస్థానం లో దెబ్బలు తిన్న మురళీ గౌడ్ కు ,ఎప్పుడు ఏ విజిలెన్స్, ఏసీబీ అధికారులు వస్తారో పగటి పూట కాకుండ సాయంత్రం ఆరు తరువాత ఆఫీస్ కు వస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న డీసీపీ బోస్ కి ఎదయిన ఇబ్బందులు ఉన్నాయేమో తెలియని వైచిత్రి ఇక్కడ నెలకొన్నది.

ఇక ఇంచార్జ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు వసంత్ ప్రదీప్ ప్లానింగ్ సెక్రటరీ లయితే పాపం ఎన్ని సంతకాలు చేస్తుంటారో ఈ చక్కటి అక్రమ నిర్మాణాలకు అనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సిటీ ప్లానర్ ఈ చిత్ర విచిత్రాలు చూడలేక పోతున్నారా లేక చూసే తీరిక లేకుండా పోతుందా అనేది అర్థంకావడం లేదు.ఇలాంటి పరిస్థితుల్లో ఈ కార్పొరేషన్ ను బాగుచేసే వాడు లేరా అన్నది అందరి మదిలో మెదిలే ప్రశ్న.

## ఆహా పాటకెంత పాడుకాలమొచ్చెనే...

మొదటిపేజీ తరువాయి

ఇది విచారాన్ని సంతోషంగా మార్చగలదు, ఒత్తిడిని తగ్గించగలదు, మరియు ఒకరిలో శక్తిని నింపగలదు. ఇది సంగీతానికి ఉన్న గొప్పతనం. కానీ నేడు ఆ సంగీతాన్ని కొంతమంది పాడుతున్న తీరు చూస్తే సంగీతానికి ఆనాడు రాళ్లు కరిగాయో లేదో కానీ నేడు ఈ సంగీతాన్ని చూసి గుండెలు కరిగి చచ్చి పోతారేమో అన్న అనుమానాలు కాదు కాదు బయన్దోళనలు పుట్టిస్తున్నాయని చెప్పిన తప్పుకాదేమో అన్న భావన కలుగుతుంది. మాటలను అందంగా రాగ తాళ బద్ధంగా వినిపించడాన్ని పాట అంటారు. కానీ ఇక్కడ అందమైన పాటను కూడా అందవిహీనంగా చేసి ఆకతాయి తనానికి కూడా ఒక హద్దు అదుపు ఉంటుందనేది కూడా మరిచి ప్రవర్తించే తీరు చూస్తే ఫక్కున నవ్వి ముక్కున వేలేసుకొంటోంది ఈ పాడు లోకం. ఎందరో మహనీయులు,కలామ తల్లి బిడ్డలు తమ పూర్వ జన్మ సుకృతం మూలాన ఆ సరస్వతి దేవి తల్లి అనుగ్రహముతో అనితర సాధ్యమైన ధారణపటిమతో అలవోకగా ,అత్యంత అద్భుతంగా ఆలపించిన ఆనాటి ఆలాపణలను సరైన అర్థం కూడా తెలియని అజ్ఞానాంధకారాన్ని అలుముకుని మాకు అద్దెచెప్పేదెవరు అని అడ్డదిడ్డంగా పాడుతుంటే ఆహా ఓహో అని పైకి అభినందనలు లోన పచ్చి బూతులు తింటూ కుంటూ ఉంటున్న వీరి అన్యాయం చూసి ఆవేదన చెందుతుంది ఆ కళామ తల్లి. ఈ భయంకరమైన దృశ్య,శ్రవణం చూసి ఉంటే అనాటి గాన కోకిల జానకమ్మ గుండెలు కూడా అలాగే జారిపోయి ఉంటాయేమో అన్న సందేహం కలుగుతోంది.ఒక పాటకు పల్లవి,అనుపల్లవి, రాగం తానం, శృతి లయ,అనులోమ విలోమ,ఛందస్సు ,ఉపమానాలు కూడా తెలియక పోగా వారందరు ఎక్కడున్నారు అక్కడికి వెళ్లి వారిని కూడా సెల్ఫీలతో ముంచెత్తి అక్కడ కూడా ఏదైనా దోచుకుందామనే ఆలోచన ఉన్న వాడికి పుండుపుట్టిన కూడా పాడు బుద్ధి లేక పోయినా వయస్సు కూడా అడ్డు రాలేదని ఇంతటి ఘోర మైన స్థితికి డిగజారిన ,దిగజార్చుతున్న ఈ దోపిడీ జాతిని అరికట్టేవాడు లేక పోవడమే ఇన్ని అనర్థాలకు దారి తీస్తున్నాయని ఆనాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాటల మాటున ఎందరి మగువలు జీవితాలను చిన్నాభిన్నం చేసి ఇంకా సిగ్గు లేకుండా నిస్సిగ్గుగా నన్ను దోచు కొందువే అంటూ తప్పుల మీద తప్పులు చేస్తూ ఉండటం అనేది ఇక్కడ అత్యంత దారుణంగా చెప్పాలి. ఇంతటి దయనీయ దుస్థితి చూసి హే ప్రభు నీకు రారు సాటీ మరెవ్వరూ అని అనాలి ఉన్న లోలోన సిగ్గుతో ఇదేమి పోగాలమని సంగీత ప్రియులు గుండెలు బాదుకొంటున్నారు. పాటంటే ఏవరి సొత్తు కాకపోయినా వీరి బాబు సొత్తు కాదుగా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతోంది.ఆ మహానటి ఈ మహానటనలు చూస్తే అయ్యే తానెంతో పుణ్యం చేసుకుని పరలోకం చేరుకుని ఉన్నానని సంతోషం వ్యక్తం చేసిన ఆచర్యపడాల్సిన అవసరం లేదని చెప్పక తప్పదు.ఇక రూపా యి కోసం ఏ రూపం మార్చడానికి కూడా వెనుకాడని బడ్డి కొట్టు చెల్లి ముసుగులో చేసిన మోసాలు చాలక దుబాయ్ బేబీని తన చెలికాడికి చేర్చి వాడు చావు అంచున చేరాక బేబీకి వాడి బాగోతం చెప్పి బేబీతో విభేదించి రంగురాల్లోడితో రసకందాయంలో మునిగి తేలి నేడు పుండుపుట్టిన వాడితో రైలు పట్టాలెక్కేందుకు మార్గం సుగమం చేసుకుంటూ ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ ప్రపంచం ఉండటం నిజంగా సిగ్గు చేటని చెప్పాలి.

## ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

మొదటిపేజీ తరువాయి

రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం 'నో అడ్మిషన్' బోర్డును ప్రదర్శించింది. ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. "నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, 'మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్' అని తల్లిదండ్రులు బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి." అని సీఎం సూచించారు.ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం"వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామాలకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం. జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి." అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ.1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ.1.12 లక్షల కోట్ల మేర జీవీఓ జోడించినట్టు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యంఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. "అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి. ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి. ప్రతీ కుటుంబం తాలూకు ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్"వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అన్ని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

మొదటిపేజీ తరువాయి

స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు, ప్రజలంతా కలిసి పనిచేయాల న్నారు... ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్ర మంలో పాల్గొంటున్నారన్నారు... ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు... స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించ డంతో పాటు వారి సహకారం కావాలన్నారు... కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో అమలుచేసేలా చర్యలు చేపట్టాలన్నారు.... రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉందన్నారు... అవార్డులు సొందిన మున్సిపా ల్టీల అధికా రులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయారన్నారు. ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు.. మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు... రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నా మన్నారు.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లతో పాటు కొత్తగా కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు... ఈ ప్లాంట్ లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్ యార్డ్ రహితంగా మారుతుందన్నారు. అలాగే ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం సీవరేజి ట్రీట్ మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటుచేస్తామన్నారు... అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు... గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు.2014-19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు.... గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయ డంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు.. దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్నారు. తిరిగి ఆ సంబంధాలు పునరుద్ద రించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు... సింగ పూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారన్నారు. సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్ర బాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు.. .అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిం దన్నారు... అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు... తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మున్సిపాల్టీల అభివృద్ధికి దేశం లో 3 అత్యుత్తమైన ఏజెన్సీలు గుర్తించి ఎంపిక చేశామన్నారు. 123 నగరాల్లో స్వచ్ఛత పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో 5 అవార్డ్ లు రావడం మనకు గర్వకారణమన్నారు. రాష్ట్రం లో ఒక రీసైక్లింగ్ పార్క్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లుతున్నామన్నారు. స్వచ్ఛ సేవలో నిధులు కొరత లేకుండా కేంద్రం, రాష్ట్రం నిధులు కేటాయిస్తోందన్నారు. ప్రతి నిత్యం పని ధ్యాసగా ఉండే నాయకులు చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ అని అన్నారు.

## హక్కులు కాపాడుకుంటేనే ఆదివాసీలకు మనుగడ

### ఏ ఎస్ పి మండల అధ్యక్షుడు సీతారామయ్య

ప్రజా భూమి, వేలేరుపాడు




రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటేనే ఆదివాసులకి మనుగడ ఉంటుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సోడే సీతారామయ్య పేర్కొన్నారు. ఈనెల 9న జరిగే ఆదివాసి దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్య, ఉద్యోగం ,ఉపాధి, రాజకీయ ఫలాలు పొందేందుకు ప్రతి ఒక్క గిరిజనులలో అవగాహన రావాలనే దే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆదివాసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అందుకుగాను ఈ నెల 9న వేలేరుపాడు లో జరిగే ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ,కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## ఆదివాసి సభ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త శ్రమించాలి

### జి ఎస్ పి అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్

ప్రజాభూమి, వేలేరుపాడు



ఈనెల తొమ్మిదవ తేదీ న వేలేరుపాడు లో జరిగే ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క గిరిజన యువత, యువకులు శ్రమించాల్సి ఉంటుందని జిఎస్పి అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జి ఎస్ పి కార్యాలయంలో తెల్లం వెంకట్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇప్పటికీ గిరిజనుల్లో ఎంతోమందికి చట్టాలపై అవగాహన లేక నష్టపోవడం జరుగుతుందని, వారందరిలో విద్యావంతులైన గిరిజన యువతి, యువకులు చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి నాయకులు బంధం ప్రసాద్, పైదా రమేష్, శివరాజ్, వెంకటకృష్ణ, బుజ్జి, రవికుమార్ ,రమేష్, సత్యనారాయణ ,దుర్గాప్రసాద్, రాజు, రామకృష్ణ తదితరులంతా పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం లో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో చింతమనేని

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం లో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ గణేష్ సుబ్రహ్మణ్య శ్రీకృష్ణ అయ్యప్ప స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు అందించారు.

## గ్రామ గ్రామాలలో విశ్వహిందూ పరిషత్ ఆవశ్యకతను చాటి చెప్పాలి

### - జిల్లా కన్వీనర్ రామకృష్ణ

ప్రజాభూమి, జీలుగుమిల్లి



గ్రామాలలో ,వాడ వాడల్లోనూ హిందూ ధర్మము యొక్క విశిష్టత, దేవాలయాల ఆవశ్యకత గురించి అవగాహన చేయడం, రాబోయే రాఖీ పౌర్ణమి సందర్భంగా హిందువుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంచాలని తిప్పబోట్ల రామకృష్ణ అన్నారు. హిందూ ధర్మ రక్షణయే దేశానికి రక్షణ అని అని చాటి చెప్పే లాగా.. రక్షాబంధన్ ఉత్సవాలు జరగాలని.. జిల్లా సమరసత సేవా ఫౌండేషన్.. కన్వీనర్.. తిప్పా బొ ట్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. జీలుగుమిల్లి లోని శ్రీ అభి ఆంజనేయ స్వామి ఆలయం నందు సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్-ఎసఫ్ ) మండల సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ఎఫ్ సహ కన్వీనర్ తెల్లం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా రామకృష్ణ విచ్చేసి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వేదుల జనార్ధన్, పసుపులేటి కృష్ణమోహన్, గుడ్ల రాంబాబు, రేపాక గోపాలం, ఉకా సూర్య చందర్రావు, బొంతు రామకృష్ణ, కోలా లక్ష్మణ్, శ్రీనివాస్ గాంధీ, తెల్లం సింగరాజు, ధర్మ ప్రచార క్ మంగళగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షాట్ పుట్ కీ తూర్పు ఎడవల్లి పాఠశాలకు కి చెందిన విద్యార్థి ఎంపిక

### ప్రధానోపాధ్యాయురాలు - కోటేశ్వరి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఆటలు పోటీలలో తూర్పు ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు షాట్ పుట్ లో ద్వితీయ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరి చెప్పారు. ఈనెల మూడవ తేదీన ఏలూరు జిల్లా అల్లూరి సీతారామరాజు స్టేడియం నందు అదే క్లిక్స్ పోటీలు జరిగినవి. అండర్=18 బాలుర విభాగంలో షాట్ పుట్ త్రో నందు ఈస్ట్ ఎడవల్లి జడ్పీ. హెచ్. స్కూల్ నందు పదో తరగతి చదువుతున్న పెట్ల నంది బాబు( సన్నాఫ్ నాగేశ్వరావు) ద్వితీయ స్థానం సాధించినాడు. ఈనెల 9.10.11. తేదీలలో బాపట్లలోని రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జి. రవి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుఎం .ఏ .ల్ . కోటేశ్వరి మరియు పాఠశాల సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు జి రవిని విద్యార్థినిని పలువురు అభినందించారు.

## అంకాలంపాడు వైసీపీ గ్రామకమిటీ అధ్యక్షుడిగా కిలారు గోపాలకృష్ణ

ప్రజా భూమి , కామవరపుకోట



మండలంలోని అంకాలంపాడు గ్రామ పంచాయతీ వైసీపీ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ పరిశీలకులు, కామవరపుకోట సొసైటీ మాజీ అధ్యక్షులు సాయిన కనకరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ కొత్త కమిటీని ప్రకటించారు. అంకాలంపాడు గ్రామకమిటీ వైసీపీ అధ్యక్షులుగా కిలారు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కొత్తపల్లి వెంకటరత్నం, దొప్పసాని శ్రీను, పైడిమర్ల ఏసురెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, కొలుకులూరి వెంకటేషు, కార్యదర్శిగా వంశీకృష్ణ, బడిపెట్ల ప్రతాప్, కలపాల కిరణ్, దూదిపాల మంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయంకుల, కనకరాజు మాట్లాడుతూ కొత్త కమిటీ ఆధ్వర్యంలోనే గ్రామంలో పార్టీ కార్యక్రమాలు జరుగుతాయని.. వీరంతా కలిసికట్టుగా పనిచేసి వచ్చే యేడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో వైసీపీ జెండా ఎరగవేసేలా చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు కీసరి సరితా విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీహరిరెడ్డి, ఎంపీటీసీ బీఎస్ఎన్, రఘుపతి రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చొరవ : అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా, నాణ్యతతో ఉండాలి

### పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 377

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో యం.శ్రీహరి,డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, సర్వే ఏడి అన్సారీ, ఎస్‌డీసి కె.భాస్కర్ అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 377 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల న్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యా నికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శ కంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే మంచి పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వా అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రం అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతుంది

### - ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



గత వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగానే రాష్ట్రం అనేక ఆర్థిక ఇబ్బందులనెదుర్కోవాల్సి వచ్చిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మండిపడ్డారు. కనీసం ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా అప్పట్లో ఎటువంటి చర్యలు చేపట్టలేదంటూ ఆరోపించారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతోంది. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం, ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టేందుకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక చొరవ చూపుతూండడంతో ఎటువంటి అలసత్వం లేకుండా సమస్యలన్నింటికీ ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారమార్గాలు లభిస్తున్నారు. ఇదేక్రమంలో సోమవారం కూడా ఎమ్మెల్యే బడేటి చంటి తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఆయన,,, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించీ, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే అనేక ప్రజాసమస్యలు తిష్టవేశాయన్నారు. వాటన్నింటికీ చెల్లుచీటి ఇచ్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర యాప్ ద్వారా 530 రకాల పౌర సేవలు అందుబాటులోకి రానున్నాయి

### గ్రామాలలో విస్తృత సాయి సమావేశాలుకార్యదర్శులకు సర్కులర్ జారి

### ఎంపీడీవో సరళ కుమారి

ప్రజా భూమి, కామవరపుకోట



రాష్ట్ర ప్రభుత్వం యొక్క మన మిత్ర యాప్ ద్వారా సుమారు 530 రకాల పౌర సేవలను ప్రజలు ఇంటి వద్ద నుండే సులభంగా పొందవచ్చు అని కామవరపుకోట మండలం ఎంపీడీఓ ఎమ్.సరళ కుమారి చెప్పారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకు వచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ గురించి ఈ నెల ఐదోవ తారీఖున మండలం లోని అని గ్రామ సచివాలయలాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతీ కార్యదర్శికి సర్కులర్లు జారీ చేసినట్లు చెప్పారు.మండలంలోని సచివాలయాల సిబ్బంది అందరూ ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ఈ యాప్ ద్వారా ప్రజలు పౌర సేవలు పొందేలా అవగాహన కల్పించనున్నారు.ఈ యాప్ ను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## గిరిజన మహిళల జీవనోపాధికి ఊతం..

### త్వరలో వెదురు కర్రలతో బొమ్మలు తయారుచేయడంపై శిక్షణ కార్యక్రమం..

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



గిరిజన స్వయం సహాయక సంఘ మహిళలకు జీవనోపాధులు మెరుగుపర్చేందుకు త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించదలచినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కొంతమంది గిరిజన మహిళలు వెదురు కర్రలతో తయారుచేసిన ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పరిశీలించారు. బుట్టాయిగూడెం మండలం పులిరామన్న గూడెం మరియు కోటరామచంద్రాపురం గ్రామాల నందు వున్న వెదురు కర్రలతో బొమ్మలు తయారు చేసే హస్త కళాకారులకు పులిరామన్న గూడెంలో శిక్షణ పారంభించదలచినట్లు తెలిపారు.ఈ విషయంపై సంబంధిత గిరిజన మహిళలతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడారు. వెదురు ఉత్పత్తులను తయారుచేసే గిరిజన మహిళలకు 45 రోజులపాటు శిక్షణ అందించి అవసరమైన రుణాలు అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరు తయారుచేసిన వస్తువులను ఆన్ లైన్ ద్వారా అమ్ముకునే విధంగా ఓఎన్ డిసి ఆన్ లైన్ మార్కెట్ సౌకర్యానికి అనుసంధానం చేయబడుతుంది. రాష్ట్రంలో జరిగే వివిధ ఎగ్జిబిషన్ లలో వీరి ఉత్పత్తులను ప్రదర్శింప చేస్తామని చెప్పారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన కోర్టు కేసులు, సమస్యల పరిష్కారానికి కేంద్రం చర్యలు.

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి కోర్టు కేసులు సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శోభ కరండ్లాజే సోమవారం లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య, వాటికి సంబంధించిన వివరాలు కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా ప్రయోజనాలు, బకాయిలు చెల్లించకపోవడం, అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగింపు, సేవల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై ఈ కేసులు దాఖలయ్యాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.ఈ కేసుల సత్వర పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ మెషినరీ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, చీఫ్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో పనిచేస్తూ, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్లు మరియు ప్రాంతీయ లేబర్ కమిషనర్లతో కూడి కేంద్ర రంగంలో కార్మిక చట్టాల అమలును పర్యవేక్షించేస్తోందని, ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను కాపాడేందుకు కాంట్రాక్ట్ లేబర్ (నియంత్రణ మరియు రద్దు) చట్టం- 1970, ఉద్యోగుల రాష్ట్ర బీమా చట్టం- 1948, ఉద్యోగుల భవిష్య నిధులు, ఇతర నిబంధనల చట్టం- 1952, ఉద్యోగుల పరిహార చట్టం- 1923, ప్రసూతి ప్రయోజన చట్టం- 1961, గ్రాట్యుటీ చెల్లింపు చట్టం-1972 వంటి చట్టాలు పథకాలు అమలు చేస్తుందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. అలాగే అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం-2008ను అమలు చేస్తుందని, ఇందులో జీవన భద్రత, వైకల్యం భీమా, వృద్ధాప్య రక్షణ, ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలపై సంక్షేమ పథకాలు ఉన్నాయని వివరించారు. ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్-ధన్ పథకం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి పథకాల ద్వారా భద్రత, బీమా సదుపాయాలను అందిస్తున్నట్లు, సామాజిక భద్రతా కోడ్ %-% 2020 ద్వారా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం వ్యవస్థీకృత మరియు అసంఘటిత రంగాల్లోని కార్మికులందరికీ సమగ్ర భద్రత కల్పించడమేనని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## రాజమండ్రి కలెక్టరేట్ ఎదుట కదంతొక్కిన జర్నలిస్టులు

### ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్స్ 'డే' కు అనూహ్య స్పందన

### జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ల మంజూరు, పెన్షన్ ఉద్యోగ భద్రత కల్పించండి .

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాజమండ్రి జిల్లా ఫెడరేషన్ యూనిట్ సభ్యులు సోమవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ కదం తొక్కారు. 14 డిమాండ్ల పై జర్నలిస్టులు నినాదాలు చేశారు. శాంతియుత నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కు సభ్యులు జి. గిరీష్ కుమార్(గుప్తా), వి. రవికుమార్, పి. వెంకటేశ్వరరావు( వెంకటేష్), వి. నాగేశ్వరరావు, బి.శ్రీనివాస్ కలెక్టర్ పి. ప్రశాంతి కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, నూతన అక్రిడేషన్లు,బీమా సదుపాయం,పింఛన్లు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ సమస్యలు గుర్తించి జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అలా కాని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలను రాజమండ్రిలో కలెక్టర్ పి.ప్రశాంతి కు వివరించామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఏసీ. బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా జర్నలిస్టులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతికు సమర్పించిన వినతి పత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసులు జారీ చేయాలని,జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించాలని,జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.సురేష్ , డి.శ్రీనివాస్, జి.సోమశేఖర్, ఎన్.సాయిరాం , సిహెచ్. త్రినాధ్, సిహెచ్ శివ నారాయణ , పి.వీరబాబు,

వై. ఉమామహేశ్వరరావు (బాబి) , ఐ.దామోదర్, టి.పురుషోత్తమ రాజు, పి. సాయి, లైన్ జానీ రాయ్ , ఏ.ఆంజనేయులు, డీ.కే.దుర్గాప్రసాద్ , బి.సూర్య చందర్రావు , వై. శ్రీనివాస్ , , కె. దొరబాబు , కె. మధు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ప్రాజెక్టులో సీఎం చంద్రబాబు నాయుడు కి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ రైతులు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం రైతన్నలతో రాలిగా ఎత్తిపోతల పథ కం ఏలేరు ప్రాజెక్టు గోదావరి జలాల సందర్శించడానికి 20 కార్లు సుమారు 300 మంది 4 బస్సులు రైతులు వెళ్లిన ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ నీటి సంఘం చైర్మన్స్, డైరెక్టర్స్ లతో రైతులతో ఏలేరు ప్రాజెక్టులో గోదావరి జలాలను సందర్శించి ఏలేరు ప్రాజెక్టు చేరుకుని సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే రైతులు సందర్శించి, రామవరం వద్ద గల ఇరిగేషన్ అధికారులను కలవడం జరిగింది. పిఠాపురం రైతుల కోసం 18 కోట్లతో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నిర్మించారని వర్మ అన్నారు.ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పురుషోతపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు ప్రాజెక్టులోకి గోదావరి జలాలను మళ్ళించి రైతులకు నీటి ఎద్దడి లేకుండా చేశారని గుర్తుకు చేసారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రైతులతో కలిసి జలాభిషేకం చేసి, గోదావరినీ మొక్కి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రేఖపల్లిలో జరిగే ఆదివాసీ నాయకపోడు సమావేశంని జయప్రదం చేయండి



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం మండల నాయకులు జీడిగుప్ప సర్పంచ్ మూట్ల బాలరాజు అధ్యక్షతన ములకపల్లి గ్రామంలో శ్రీరామగిరి గ్రామపంచాయతీ శ్రీరామగిరిలో ఆత్మకూరి కాంతారావు ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం సమావేశని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడు ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ, మండల నాయకులు వెటకాని మల్లయ్య మాట్లాడుతూ ఈనెల అనగా ఆగస్టు 9వ తేదీన ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రేఖపల్లి లో భారీ ఎత్తున మీటింగ్ ఏర్పటు చేయటం జరిగిందని, ఈ సమావేశంలో నాయకపోడు సాధాక బాధలు, అలాగే మన జాతికి జరిగే అన్యాయం తదితర విష్యలపై చేర్చింటం జరుగుతుందని, ఈ కార్యక్రమం కి ఎటపాక, కూనవరం, విఆర్. పురం మండలం లోని నాయకపోడు సమాజం మొత్తం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సంఘం నాయకులు వెటకాని మల్లయ్య, కోశాధికారి కారి కొట్టి ముత్యాలరావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టి కన్నంరాజులు, మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, వార్డు సభ్యులు బేతి తిరుపతి రావు, బేతి సరయ్య, చింతకాయల భవాని, వెటకాని సురేష్, బేతి రాజు, బేతి వీరబాబు, వెటకాని బాలు, గంగుల నరేష్, ములకలపల్లి కమిటి సభ్యులు పెద్దలు యడ్ల సూర్యం, యడ్ల సత్యనారాయణ, యడ్ల లక్ష్మానరావ్, యడ్ల రమణారావ్, వార్డ్ లు మూట్ల అర్జున్, సారా రాజు, శ్రీరామగిరి కమిటి సభ్యులు ముత్యాల పోసిబాబు, వనం శ్రీహరి, శివుడు ఏసుబాబు, గద్దం రాజకుమార్, గద్దం రఘు, ముత్యాల సత్యనారాయణ, వనం కార్తీక్, గద్దం రమేష్ పాల్గొన్నారు.

## పని చేసిన ఉపాధిహామీ బిల్లులు చెల్లించాలి



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఉపాధిహామీ పనులు చేసిన మాకు బిల్లులు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని, వెంటనే అధికారులు పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని, వడ్డిగూడెం గ్రామ పంచాయతీలోనీ బీసీ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది వంద రోజులు పనులు చేశామని కానీ బిల్లులు చెల్లించటంలో అధికారులు అలసత్వం చేస్తున్నారని, ఈమధ్య రెండు వారాల పేమెంట్లు అయ్యాయని, మిగతా దాదాపు ఆరు వారాల డబ్బులు పడలేదని, ఒక్కో జోడాకు దాదాపుగా 20 వేలు వరకు వస్తాయని వాపోయారు. వంద రోజుల పనులు అయిపోయి రెండు నెలలు అయిందని, పెడింగ్ బిల్లులు చెల్లింపులో ఇంత ఆలస్యం చేస్తే ఎలా బతకాలి అని బాధితులు దిగులు చెందుతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలమని, మా దీన స్థితిని ఉన్నత స్తాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు గుర్తించి మాకు రావాల్సిన వంద రోజుల పనుల పెండింగ్ బిల్లులను వెంటనే మా బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు లక్ష్మీ ప్రసన్న, బి పద్మా, బోర్రా బుచ్చమ్మ, వడ్డానపు పద్మావతి, వేటకాని దుర్గా, ముత్యాల వీరలక్ష్మి, ముత్యాల సత్యవతి, బోర్ర గంగాధర్, బొర్రా వెంకటరమణ, ముత్యాల అప్పలనరస, ముత్యాల సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా సర్వసిద్ధి లక్ష్మణరావు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా మల్లిసాల గ్రామానికి చెందిన బిసి యాదవ కులానికి చెందిన సర్వసిద్ధి లక్ష్మణరావు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు నియమించారు. అనంతరం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ప్రముఖులు ఆయనకు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పని చేయని పోన్లు మాకొద్దు

ప్రజా భూమి జగ్గంపేట

పనిచేయని ఫోన్లు మాకొద్దు అంటూ జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో ఐసీడీఎస్ అంగన్వాడీ సిబ్బంది ప్రభుత్వ ఫోన్లను సిడిపిఓ కు అప్పగించారు. ప్రాజెక్ట్ పరిధిలోని గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల అంగన్వాడీలు సోమవారం ఐసిడిఎస్ కార్యాలయానికి చేరుకుని పని చేయని పోన్లు మాకొద్దు అని నినాదాలు చేశారు. అనంతరం ప్రాజెక్టు పరిధి అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రత్నం, సుజాత మాట్లాడుతూ 2022 లో 2జి స్మార్ట్ ఫోన్లు ఇచ్చారని, అవి పనిచేయక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం యాప్ లు ఎక్కువగా ఉన్నాయని ఆ యాప్ లో ఈ ఫోన్లలో పనిచేయడం లేదన్నారు. గర్భిణీలకు, బాలింతలకు ఫేస్ యాప్ లో రిజిస్టర్ చేయమంటున్నారని, వెంటనే నమోదు కావటం లేదని గంటల తరబడి సమయం పడుతుందన్నారు. 5 జీ ట్యాబ్ లు ఇస్తే మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## లారీలకు అధిక టాక్స్ లను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది

**గత ప్రభుత్వ హయాములో అన్ని వ్యవస్థలు హతలా కుతాలమయ్యాయి....**
**కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను ఆదుకుంటూ అభివృద్ధిపై పరుగులు తీస్తుంది**
**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా**






ప్రజా భూమి ప్రతినిధి శంఖవరం

రాష్ట్ర ప్రభుత్వం లారీ యాజమాన్యానికి విధించే గ్రీన్ ట్యాక్స్ రద్దు చేసిన సందర్భంగా రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్నా శివ ఆధ్వర్యంలో శంఖవరం మండలం, కత్తిపూడి లోని లారీ యూనియన్ వారు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో లారీ యజమానులు తీవ్రంగా నష్టపోయారని, గత ప్రభుత్వం విధించిన ట్యాక్స్ లు కట్టలేక చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధిక ట్యాక్సుల నుండి ఉపశమనం లభించిందని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ కి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వంలో అన్ని రంగాలు అతలాకుతలమయ్యాయని అన్నారు.కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను ఆదుకుంటుందని అన్నారు. దీనితో రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయిఅనిఎమ్మెల్యే ఈ సమావేశంలో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి శ్రేణులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం సొసైటీ అభివృద్ధికి రైతుల శ్రేయస్సు పాటుపడాలి

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు**
**ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులుగాసూతి బూరయ్య, సభ్యులుగా వైభోగుల, కొప్పిశెట్టి ప్రమాణ స్వీకారం..**





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సత్యప్రభ సమక్షంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలక వర్గ చైర్మన్ సూతి బోరయ్య సభ్యులు గా వైభోగుల సుబ్బారావు, కొప్పిశెట్టి సత్తిబాబు ప్రమాణ స్వీకారం చేసి అనంతరం రిజిస్టర్ లో సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పాలక వర్గం సొసైటీ అభివృద్ధి కి, రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలి అని సూచించారు .రైతులకి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు ను అందించాలి అని నూతన పాలక వర్గం ను కోరారు.ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య సింగిల్ దేవి సత్తిరాజు బద్ది రామారావు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, బొదిరెడ్డి గోపాలకృష్ణ మూది నారాయణస్వామి జ్యోతుల పెదబాబు గట్టెం పెదకాపు, ఎన్ డి ఎ కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రామచంద్రపురం గ్రామంలో దుర్గమ్మ తల్లి ఆలయంలో 18 శక్తి పీఠాలు ప్రతిష్ఠాపన

**రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్ ఆధ్వర్యంలో 18 శక్తి పీఠాలు ప్రతిష్టాపన కార్యక్రమం**




ప్రజా భూమికి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో మొదటి అంతస్తులో ఉన్న వన దుర్గ అమ్మవారి ప్రాంగణంలో 18 శక్తి పీఠాలు ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహా చండీ హెూమం, గణపతి హెూమం నిర్వహించారు. అష్టాదశ శక్తిపీఠాల ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా రమేష్ కి వేద పండితులు తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ప్రసాద్,వైస్ సర్పంచ్ రేవూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ సతిరాజు, కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ మెంబర్లు పైలా దత్తయ్య, పొడుగు నరసింహం,పైలా గోవింద్, పసుపులేటి గొల్లయ్య,గంధం వెంకన్న, కొలమూరి బుజ్జి, గంధం శివ, భారీ స్థాయిలో ఐదు గ్రామాల ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## కాకినాడలో కదంతొక్కిన జర్నలిస్టులు

**ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డేకలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిరసన**
**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు**
**కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో జర్నలిస్టులు కదం తొక్కారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్)పిలుపు మేరకు సోమవారం డిమాండ్స్ డే నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు కలెక్టరేట్ కు చేరుకొని అక్కడ నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేపట్టారు. అనంతరం కలెక్టర్ షన్మోహన్ సగిలి కు డిమాడ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీఓ లు విడుదల చేస్తూ దానిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. చివరికి అక్రిడేషన్లు ప్రతీ ఏడాది ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. అనేక రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సదుపాయం ఇస్తున్నందున ఇక్కడ కూడా వెంటనే అమలు చేయాలని, ఇప్పటికైనా జిల్లాలోని జర్నలిస్టులు అందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వెంటనే అక్రిడేషన్ల జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు.సమాచార శాఖను బలోపేతం చేయాలని, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, భీమా సదుపాయం వర్తింపజేయాలని, ఏసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల కమిటీలను ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీలు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీ బీజేఏలకు అవకాశం కల్పించాలని, జర్నలిస్టుల ఆరోగ్య భీమాను పునరుద్ధరించాలని, జర్నలిస్టుల వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎండి అధికార్, జి. శోభన్ బాబు,డి శ్రీధర్, పుర్రే త్రినాధ్, నానాజీ, బాబీ, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు వీరభద్రరావు, కార్యదర్శి పండు, పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షులు సత్య, పెద్దాపురం నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి, తుని నియోజకవర్గ నాయకులు బి. ప్రవీణ్, పడాల ప్రసాద్, లోవరాజు, తాళ్ళరేవు నాయకులు మల్లేశ్వరరావు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ చెల్లింపులపై కలెక్టర్ సమీక్ష

**కేటగిరీల వారీగా చెల్లింపులు కానీ వాటిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**
**కలెక్టర్ పి. ప్రశాంతి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ యోజన కింద జిల్లాలో తొలివిడతలో లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంపై, కొన్ని కేటగిరీల్లో నిధులు జమ కాకపోవడంతో వాటి గురించి సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, వ్యవసాయ, రెవెన్యూ, సాంకేతిక శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, కొంతమంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడం నేపథ్యంలో ఫెయిల్డ్ కేటగిరీలను స్పష్టంగా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీ, రైతు సేవా కేంద్రాల వారీగా పరస్పర పొంతన లేని వివరాలు గుర్తించి, వాటిపై ఆధారితంగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫెయిల్డ్ కేటగిరీ క్రింద గుర్తించబడిన వాటిలో ఆధార్ వివరాలు సరిపోలకపోవడం, బ్యాంకు ఖాతా అమాంతం లేకపోవడం, ఎన్‌పీసీఐ పేమెంట్ పెండింగ్ , మరణించిన లబ్ధిదారులు , తాత్కాలిక భూ యాజమాన్య ధృవీకరణ పత్రం (నోషనల్ ఖాతా ), భూ వివాదాలు , సర్వే కాని భూములు , జాయింట్ ఎల్పీఎం లావాదేవీలు వంటివి కారణాలు గుర్తించినట్లు తెలిపారు. ఈ లోపాలను తహసీల్దార్ స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, అందులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మరణించిన లబ్ధిదారుల వారసులు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో అన్ని మండలాలలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల సమన్వయంతో రికార్డు పరిశుద్ధి (పురిఫికేషన్ ) త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. తొలి విడతలో వివిధ కారణాల వల్ల నిధులు పొందలేని అర్హులైన రైతులకు, రెండో విడత నిధులు విడుదల సమయంలో రెండో విడతతో పాటు మొదటి విడత చెల్లింపులు కూడా కలిపి జమ చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.రైతుల ఖాతాల్లో నిధులు ఎందుకు జమ కాలేదన్న విషయాన్ని సర్వే నంబర్ వారీగా స్పష్టంగా విశ్లేషించి, అన్ని వివరాలతో గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ కె వారిగా కూడిన నివేదిక సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఈడీఎంసీ సతీష్, పెరవలి, రాజమండ్రి రూరల్, గోకవరం, రాజానగరం తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# మొండి బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వాణిజ్య దుకాణాలకు సంబంధించి మొండి బకాయిల వసూళ్లకు మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 429 వాణిజ్య దుకాణాలు ఉండగా ఇందులో 20 షాపుల యజమానులు గత 6,7 నెలలుగా మున్సిపాలిటీకి చెల్లించాల్సిన అద్దెలను సక్రమంగా చెల్లించడం లేదని మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ 'ప్రజాభూమి' ప్రతినిధికి తెలిపారు. నెలవారి సక్రమంగా చెల్లించని షాపు యజమానుల నుండి ఈ మొండి బకాయిల వసూళ్లకు చర్యలు చేపట్టామన్నారు. గుంతకల్లు పట్టణంలో కూరగాయల మార్కెట్, హంపయ్య షాపింగ్ కాంప్లెక్స్ తదితర వాటి నుండి దాదాపు 60 లక్షల రూపాయలకు పైగా మొండి బకాయిలు పేరుకు పోయాయన్నారు. దీంతో సత్వర వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టామన్నారు. బకాయి చెల్లించని షాపులను సీజ్ చేస్తున్నామన్నారు. దీంతో ఇప్పటివరకు రూ.18 లక్షలు వసూలు అయిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు ఆర్ఐ ఎర్రిస్వామి, సిబ్బంది పాల్గొంటున్నారు.

## బిఎల్ఓలకు గౌరవ భృతి పెంపు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

బూత్ లెవెల్ ఆఫీసర్ల(బిఎల్ఓ)తో పాటు సూపర్వైజర్లకు గౌరవభృతి పెంచుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని గుంతకల్లు నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు నెలకు రూ.500 వంతున ఏడాదికి రూ.6 వేలు చెల్లిస్తుండగా తాజా ఉత్తర్వులతో వారికి నెలకు వెయ్యి రూపాయల వంతున ఏడాదికి రూ.12 వేలకు భృతిని పెంచిందన్నారు. బిఎల్ఓ, రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోరల్ రోల్ కు ఇప్పటివరకు రూ. 1000 చెల్లిస్తుండగా తాజాగా ఆ మొత్తాన్ని రూ. 2వేలకు పెంచారన్నారు. బిఎల్ఓ సూపర్వైజర్లకు రూ.12 వేలు చెల్లిస్తుండగా తాజాగా ఆ మొత్తాన్ని రూ. 18 వేలకు పెంచారన్నారు. ఏఈఆర్ఓకు రూ.25 వేలు, ఈఓఆర్ కు రూ.30 వేలు వంతున గౌరవ భృతిని నిర్ణయిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గంలో 276 మంది బి ఎల్ ఓ లు ఉన్నారని ఆయన చెప్పారు.



## గుమ్మనూరులో ఘనంగా సుంకులమ్మ అవ్వ 10వ వార్షికోత్సవం

ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి):

కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం,చిప్పగిరి మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామంలో సోమవారం శ్రీ సుంకులమ్మ అవ్వ 10వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ముందు పందిరి వేసి గంగపూజ, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని రైతులు సంతోషంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సుంకులమ్మ అవ్వను వేడుకున్నారు.

## నేడు ఎస్ కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు పట్టణం అంబేద్కర్ నగర్ లో ఉన్న ఎస్ కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 5వ తేదీన మంగళవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సీడప్ వారు సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, ఏదేని డిగ్రీ, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హతలు కలిగిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాకు హాజరు కావాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువత హెచ్ టీటీపి:/ఎన్ ఏ ఐపియుఎన్ వైఏఎం. ఏపీ. జిఓవి. ఐ ఎన్/ యూజర్ – రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకుని తమ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు దరఖాస్తు చేసుకొని అడ్మిట్ కార్డుతో ఈ ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉదయం 9.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూ కొనసాగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 8096763970 నెంబరులో సంప్రదించాలన్నారు.

## డివిజన్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా ఎన్ .కేశవమూర్తి ఏకగ్రీవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పెనుకొండ డివిజన్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా ఎన్. కేశవమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం జిల్లా ఎన్నికలు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రధానోపాధ్యాయుల సంఘం పెనుకొండ డివిజన్ అధ్యక్షులుగా ఎన్. కేశవమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఎన్నికైన ఎన్ . కేశవ మూర్తి మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం కేశవ మూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశులు, వెంకటరమణ, చంద్రశేఖర్, శ్రీనివాసులు ,జయశ్రీ, వాణిశ్రీ, పద్మావతి, సవితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రంలో డైనింగ్ హాల్ ప్రారంభం

### భక్తజన సందోహం మధ్యన శాంతి హెూమం

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో వీరభద్రాలయానికి సమీపాన ఉన్న ఉచిత అన్నదాన సత్రంలో సోమవారం దాత నారాయణప్ప డైనింగ్ హాల్ ను ప్రారంభించారు. దాతల సహకారంతో లేపాక్షి అన్నదాన సత్రం ప్రారంభమైంది. కమిటీ సభ్యులు అన్నదాన సత్రాన్ని దాతల సహకారంతో రెండేళ్లుగా కొనసాగిసున్నారు. ఈ నేపథ్యంలో చిక్కబల్లాపూర్ పట్టణానికి చెందిన నారాయణప్ప అన్నదాన సత్రంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి సహకరిస్తానని పేర్కొన్నారు. డైనింగ్ హాల్ పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల ప్రారంభానికి తగిన ఏర్పాట్లను వారు ప్రారంభించారు. సోమవారం ఉదయం నుండి నూతన భవనంలో ఆగమీకులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో శాంతి హెూమం నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామాంజనేయులు, రాంప్రసాద్,అంజన రెడ్డి, రవీంద్రనాథ్, కేశవరెడ్డి, రామచంద్ర రావు, లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,వీరన్న, వైకాపా మండల కన్వీనర్ నిసరహ్మద్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైకాపా కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ ఆదినారాయణ, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహమూర్తి, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, హిందూపురం పట్టణానికి చెందిన చలపతి, జగదీష్, కృష్ణ గౌడ్ లతోపాటు అధిక సంఖ్యలో పర్యాటకులు పాల్గొన్నారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

# అమ్మలుగా అమృతాన్ని అందిద్దాం - గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి(గుత్తి):

బిడ్డకు తల్లి అందించే పాలు అమృత తుల్యమైనవి. రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు ఎదుగుదలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. నేటి సమాజంలో కొందరు తల్లులు తమ బిడ్డలకు పాలిచ్చేందుకు సంశయిస్తున్నారు. తద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేందుకు తామే అడ్డంకిగా మారుతున్నారు. ఏటా ఆగస్టు మొదటి వారంలో శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతను తెలిపేందుకు వారోత్సవాల పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**ఇవీ ప్రయోజనాలు:**

పాలు ఇవ్వడం బిడ్డతో పాటు తల్లికీ మేలు చేస్తుంది. మొదట ఆరు నెలలు తల్లిపాలే ఆహారంగా అందిస్తే శిశువుకు అమృతాహారం ఇచ్చినట్లే. ప్రతిరోజూ 8 – 10 సార్లు పాలు ఇవ్వచ్చు. **సరైన ఆహారంతో మేలు:** చాలామంది తల్లులు తమ పిల్లలకు సరిపోయేన్ని పాలు





ఇవ్వలేకపోతున్నారని ఆందోళన చెందుతుంటారు. దీంతో పోతపాలు అలవాటు చేసి అనారోగ్యానికి కారకులవుతుంటారు. బాలింతలు పాలు పెరగడానికి సరైన ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యం. మెంతుల కషాయం, మెంతికూర పప్పు, బొప్పాయి, ఆవు పాలు, ఖర్జూరం, పాలకూర, జీలకర్ర, బార్లీజావ, మునగాకు, తెలకపిండితో చేసిన పదార్థాలు, కూరగాయలు, పండ్లు ఆహారంగా తీసుకోవడం ద్వారా పాలు పెరుగుతాయని పలువురు వైద్య నిపుణులు చెబుతున్నారు.

**అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం:**

గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల్లోని మొత్తం 269 అంగన్వాడీ కేంద్రాల్లో ఈనెల 1వ తేదీ నుంచి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

ఈ వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజు పాలిచ్చే విధానం పై తల్లులకు అవగాహన కల్పించాం. తరువాత చర్చ గోష్టి ఏర్పాటు చేశాం. కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్నాం. దృశ్యమాధ్యమాల ద్వారా వీక్షించే కార్యక్రమాలు నిర్వహించాం.

5వ తేదీ అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతల ఇంటికి వెళ్లి వివరిస్తాం. 6వ తేదీన ర్యాలీలు నిర్వహిస్తాం. 7 వ తేదీన ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి తర్ఫీదు ఇవ్వడం, పాలివ్వడంతో కలిగే ప్రయోజనాలు, సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తాం.

# మరుగుదొడ్ల బిల్లులు చెల్లించకపోతే ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేస్తాం.

## గౌరి గాని పల్లి మహిళలు ఆందోళన.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని గౌరిగానిపల్లి లో ఉపాధి హామీ కింద నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించకపోతే ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తామని మహిళా లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు . సోమవారం గౌరి గాని పల్లి మహిళలు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని మరుగుదొడ్ల బిల్లులు మంజూరు చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. బిల్లులు త్వరలోనే వేస్తామని ఎంపీడీవో నరసింహమూర్తి, ఏపీవో చంద్రశేఖర్లు లబ్ధిదారులకు తెలిపారు. గత మార్చి నెలలో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసామని, పూర్తయిన వారంలోపే బిల్లులు చెల్లిస్తారని ఇచ్చిన మాట ఏమైందని మహిళలు వారిని నిలదీశారు . కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా నేడు రేపు అంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి ముందు నిరసన వ్యక్తం చేశారు. వారి మధ్యన వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎంపీడీవో, ఏపీవోలు మీరు కలెక్టర్ దగ్గరకు వెళ్లాలని ఉచిత సలహా ఇచ్చారు. దీంతో కోపోద్రిక్తులైన మహిళా లబ్ధిదారులు మరుగుదొడ్లు కట్టుకునే రోజున మాకు కలెక్టర్ మంజూరు చేశారా, లేదా ఏపీఓ మంజూరు చేశారా అంటూ నిలదీశారు. కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకొనే వరకు తమ ప్రాణం తీశారని మహిళలు పేర్కొన్నారు. పనులు పూర్తయిన తర్వాత కలెక్టర్ దగ్గరికి వెళ్లాలని సలహా ఇస్తే మేము వెళ్లాలా. రెండు రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేసామని మహిళలు హెచ్చరించారు.

# మోతుకపల్లిలో వైభవంగా గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన

## -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిడిపి, వైకాపా నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని మోతుకపల్లిలో సోమవారం గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం వైభవంగా జరిగింది. గత మూడు రోజులుగా దేవాలయంలో పంచామృత మహాభిషేకము, కలశార్చన, నవగ్రహ హెూమం, చండీ హెూమం, మహా పూర్ణాహుతి మహా మంగళహారతి, అర్చన, అభిషేకాలు ఘనంగా నిర్వహించానారు. ఇందులో భాగంగా అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగింది. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం వేద పండితులు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కరుణా కటాక్షాలు, చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ సతీష్ కుమార్, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, లేపాక్షి మండల కన్వీనర్ అభిషేక్, టీడీపీ నాయకులు చంద్ర మోహన్ యాదవ్, హరీష్ కుమార్, ఆనంద్, శ్రీనివాసులు, రామిరెడ్డి పాల్గొన్నారు. కాగా విగ్రహ ప్రతిష్టాపనలో వైకాపా నేత గుడంపల్లి వేణు రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి కో-ఆప్షన్ సభ్యురాలు సువర్ణమ్మ, నాయకులు కురుబ లక్ష్మీనారాయణ, శ్రీనివాస రెడ్డి, వార్డు ఇన్చార్జ్ న్యాత రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నవీన్ రెడ్డి, డైరీ గోపి, రాజశేఖర్ రెడ్డి, అంజనరెడ్డి, బోయ గోవిందప్ప, రామంజి, పవన్, తిమ్మప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం:సిడిపిఓ వరలక్ష్మి.

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని బిసల మానేపల్లి అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం జరిగింది. గ్రామంలో చిన్నారులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ, తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే తల్లి, బిడ్డలకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైతే గర్భవతులు అంగన్వాడీ కార్యకర్తలకు తెలపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క అంగన్వాడీ కార్యకర్తలు గీత, మమత, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీల్లో ఎన్.ఎస్.పి.ఆర్ డీగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఎన్ ఆర్ సి( నోడల్ రిసోర్స్ సెంటర్ ) లెవెల్ లో వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. ఉన్నత విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు యన్.ఆర్.సి. స్థాయిలో అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో వ్యాసరచన, వక్తృత్వ,డిబేట్, క్విజ్ పోటీలు జరగ్గా రెండు పోటీలలో ప్రథమ స్థానం, మిగిలిన రెండు పోటీలలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. డిబేట్ పోటీలలో బీకాం కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మదీహా, బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సౌజన్య లు ప్రథమ స్థానంలో నిలవగా, బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న తనూష, నిహారిక, సాయి శ్రీనిధి క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నందిని వ్యాసరచన పోటీలలో ద్వితీయ స్థానం సాధించగా, బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న మదీహ వక్తృత్వ పోటీలలో ద్వితీయ స్థానం సాధించారన్నారు. గెలుపొందిన విజేతలు ఈ నెల ఏడవ తేదీన కడప లో జరిగే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విజేతలను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.ఆర్.సి కోఆర్డినేటర్, అధ్యాపకులతో పాటు ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డీగ్రీ కళాశాల అధ్యాపకులు డా. శ్రీధర్, డా. సరస్వతి, డా. రవి నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్ రంగనాయకులు, విజేతల తల్లితండ్రులు అభినందించారు.

# రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి పట్టణం లోని గాంధీ చౌక్ నుండి గుంతకల్లు రోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు అధ్వాన్నంగా తయారైన రోడ్డుకు మరమత్తు చేపట్టి వాహనదారుల రాకపోకలకు వీలుగా సౌకర్యం కల్పించాలని గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి అనంతపురం ఎన్.హెచ్ – 67 ఏఈ కోటేశ్వర రెడ్డిని విన్నవించారు. ఈ మేరకు విజయభాస్కర్ చౌదరి సోమవారం అనంతపురంలో ఎన్ హెచ్ –67 ఏఈ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విజయ్ భాస్కర్ చౌదరి గుత్తి పట్టణంలోని గాంధీ కూడలి నుండి గుంతకల్లు రోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణం గుండా ఎన్ హెచ్ – 67 రహదారి వెళుతుండడంతో వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. బైపాస్ పనులు త్వరగా ప్రారంభించాలని ఆయన ఏఈని కోరారు. ఇందుకు ఎన్ హెచ్ – 67 ఏ.ఈ కోటేశ్వరరెడ్డి స్పందిస్తూ పట్టణంలోని రోడ్డు మరమ్మత్తులు చేస్తున్నామని, మరో నాలుగు అయిదు నెలల్లో బైపాస్ నిర్మాణం జరుగుతుందని, టెండర్ల ప్రక్రియ మొదలైందని సమాధానం ఇచ్చారన్నారు.

# ఒంటిమిట్ట మండలంలో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ పర్యటన

## కొత్త మాధవరం గ్రామంలో శక్తి యాప్ పై అవగాహన, విద్యార్థులకు మెలుకువలు

ప్రజాభూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట మండలంలోని ఈనెల 12న జరగబోవు ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా సోమవారం నాడు కడప,జిల్లా ఎస్పీ (ఈజీ అశోక్ కుమార్ బై ఎలక్షన్ బాధ్యతల నిమిత్తం గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన కొత్త మాధవరం జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సిఐ బాబు,ఎస్సై మహమ్మద్ రఫీ, పోలీస్ సిబ్బందితో కలిసి స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.పోలింగ్ పనుల పర్యవేక్షణ అనంతరం, ఆయన కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గతంలో తాను ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, అక్కడి విద్యార్థులతో మనస్ఫూర్తిగా సంభాషించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు ఎలా ప్రవర్తించాలో, మంచి పౌరులుగా ఎలా ఎదగాలో పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకుని, "శక్తి యాప్" ఉపయోగం గురించి వారికి వివరంగా తెలియజేశారు. ఎలాంటి అపాయంలో ఉన్నా ఆ యాప్ ద్వారా వెంటనే పోలీసుల సహాయం పొందవచ్చని, ప్రతి యువతి తపకుండా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. జిల్లా ఎస్పీ ఈ పర్యటన ద్వారా విద్యార్థుల్లో భద్రత, సామాజిక బాధ్యతపై అవగాహన పెరిగేలా చేయడమేగాక, ఒక పోలీసు అధికారి సమాజం పట్ల ఎంత బద్ధత కలిగి ఉండాలో ప్రదర్శించారు. గ్రామస్థులు ఆయనకు సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు అందించిన ప్రేరణకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాయల్ కాపునాడు రాయలసీమ యూత్ అధ్యక్షుడిగా ఆర్. మధు

ప్రజాభూమి, చక్రాయపేట



రాయల్ కాపునాడు రాయలసీమ యూత్ అధ్యక్షుడిగా వైయస్సార్ కడప జిల్లా చక్రాయపేట మండలం కొండవాండ్లపల్లె గ్రామానికి చెందిన ఆర్. మధు నియమితులయ్యారు. ఈ మేరకు రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు గంగల వీరాంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్. మధు మాట్లాడుతూ కాపు, బలిజ, తెలగ, ఒంటరి, మున్నూరు కాపు కులస్తుల హక్కుల కోసం తాను కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు కృషి చేసిన రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులకు, రాయల్ కాపునాడు రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణతేజ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# అలింకో దివ్యాంగుల స్క్రీనింగ్ శిబిరం విజయవంతం

ప్రజాభూమి, పులివెందుల



భారత కృత్రిమఅవయవాల తయారీసంస్థ (అలింకో) సహకారంతో పులివెందుల మున్సిపాలిటి రూరల్,వేములమండల పరిధిలోని దివ్యాంగులకు అవసరమైన సహాయపరికరాల స్క్రీనింగ్ శిబిరం పట్టణంలోని నాలుగురోడ్ల గాంధీసర్కిల్ సమీపంలోగల అహోబిలపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.మూడుచక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, శ్రవణయంత్రాలు, చేతికర్రలు, వాకర్స్ తదితర ఉపకరణాల కొరకు జరిగిన స్క్రీనింగ్ శిబిరంలో అర్హులైన వికలాంగులను గుర్తి%శీ%చి, వారివైకల్యశాతం ఆధారంగా, వారికి అవసరమైన వివిధ సహాయపరికరాలను నమోదు చేయడం జరిగింది. అర్హత పొందిన దివ్యాంగులందరికీ త్వరలో నిర్వహించే పంపిణీ శిబిరంలో ఉపకర ణాలను అందించడం జరుగుతుందని, పులివెందు ల వైద్య శిబిరానికి 300 మందికి పైగా దివ్యాంగు లు హాజరై వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్నారని, వారందరికీ అతి త్వరలో సహాయ పరికరాలు అందించబడతాయని కడప జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ పునరావాసఅధికారి మారెళ్ళ శ్రీకాంత్ తెలిపారు.ఈకార్యక్రమంలో అలింకో వైద్య నిపుణు లు డాక్టర్ శివ ఆశిష్ పట్నాయక్, డాక్టర్ అన్నుశుక్లా, వికలాంగులశాఖ అధికారి శ్రీకాంత్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, పులివెందుల, వేముల భవిత స్కూలు రిసోర్సు ఉపాధ్యాయులు ప్రకాశమ్మ, స్వాతి, కరుణాకర్, మాధవి, వివిధ సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు ప్రజాస్వామ్యా విరుద్ధం

## విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు పాఠశాల ఆవరణలోకి వెళ్లకుండా నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల: విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించ కుండా నిషేధిస్తూ గత శుక్రవారం ప్రభుత్వం విడుదలచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి పులివెందులలోని ఆయన స్వగృహంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పులివెందుల ఏరియా నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పాఠశాల ఆవరణలో విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలను వెళ్లకుండా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి సహకరించడ మేనని ఈ ఉత్తర్వుల వల్ల వారి అక్రమాలు అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం పైపు నడిపిస్తారని, విద్యార్థుల భద్రతపై ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని విద్యార్థి హక్కులు పూర్తిగా హరించి వేయబడతాయని ఎమ్మెల్సీ కి తెలియజేశారు కావున వెంటనే ఈ ప్రజాస్వామిక ఉత్తర్వులను వెంటనే రద్దు చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పువెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, సింహాద్రి పురం మండల కార్యదర్శి అమీర్ భాష,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఉపకరణాల ఎంపిక :డీఈవో కిష్టప్ప

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఉచిత ఉపకరణాల ఎంపిక కోసం జరిగే ఇటువంటి కార్యక్రమాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని రావాలని,అప్పుడే దానికి తగిన ఉపయోగ ఉంటుందని డిఇఓ క్రిష్టప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్,ఎంఈఓ గోపాల్ నాయక్, సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్ బాబు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నాగప్ప పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఎల్సీకే పురములోని భవిత సెంటర్లో జరిగింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రకరకాల అయినటువంటి పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ రోజు జరుగుతున్నటువంటి ఉచిత కృత్రిమ ఉపకరణాల ఎంపిక శిబిరం నిజంగా శుభదాయకమని తెలిపారు.ఎన్డీఏ ప్రభుత్వం తరపున భవిత సెంటర్ లో చదువుకొని విద్యార్థులకు ఏ సమస్యలైనా పరిష్కరిస్తామని తెలిపారు.సమగ్ర శిక్ష పతకం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు సదుపాయాలు అలవెన్స్ గురించి అధికారులు తెలియజేయడం సంతోషకరమని తెలిపారు.ఇద్దరు డాక్టర్లు రావడం పిల్లల యొక్క శారీరిక స్థితిని పరీక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి చేనేకొత్తపల్లి, రామగిరి,రొద్దం, పెనుగొండ,ధర్మవరం,బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి నుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో వైఎస్సార్సీపీకి ప్రజల బ్రహ్మరథం

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట మండలంలోని చింతరాజుపల్లి గ్రామంలో జెడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో సోమవారం నాడు వైయస్సార్సీపీ నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని పార్టీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డికి విశేష మద్దతు ప్రకటించారు.ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె. సురేష్ బాబు, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా, మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి, రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు వైఎస్ఆర్సిపి నాయకులకు ప్రజలు గ్రామ గ్రామాన కర్పూర హారతులు ఇస్తూ గజమాల వేసి స్వాగతించారు పార్టీ నాయకులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని, అప్పటి సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వారు పేర్కొన్నారు.ఇక ఉపఎన్నికల నేపథ్యంలో ప్రజల సందేశం స్పష్టంగా కనిపిస్తోందని, వైయస్సార్సీపీ అభ్యర్థి విజయమే ఖాయమని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, నందకిషోర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు జంగాల శివశంకర్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు టి శివారెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఏ కుల రాజేశ్వరి రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,కూండ్ల ఓబుల్ రెడ్డి, లంక రామ్ రెడ్డి, గంగిరెడ్డి, మైనార్టీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచులు లక్ష్మీనారాయణ రెడ్డి, శివ నారాయణ, రవి రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగానే జడ్పిటిసి ఎన్నికలు: వైఎస్ వైఎస్ కుటుంబ అహంకారానికి ప్రజలకు జరుగుతున్న ఎన్నికలు

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి.

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగానే నిర్వహిస్తున్నారని, వైఎస్ కుటుంబ సభ్యులకు ఎలక్షన్లలో ఓడిపోవడం కొత్త ఏమి కాదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థిగా మారెడ్డి లతారెడ్డి గెలిచిందని అనైతికంగా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నా రని, ఎన్నికలను రాజకీయ బద్ధంగా కాకుండా డబ్బు, అహంకారాన్ని అడ్డుపెట్టుకొని నిర్వహించే ధోరణి పులివెందుల నియోజకవర్గంలో వైయస్ కుటుంబీకులకే ఉందని. కాదని మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డిని చెప్పమనండి చూద్దామని సవాల్ ఆయన విసిరారు. టీడీపిలో సతీష్ రెడ్డి ఉన్నప్పుడు పులివెందుల నియోజక వర్గంలో ఏ ఎన్నిక జరిగిన టీడీపి పోటీకి వెళ్లే పోలీసులను అడ్డుపెట్టుకొని టీడీపి పోటీ అభ్యర్థులపై దాడులు చేయించడం కిడ్నాప్ చేయించడం. వైసీపీ నాయకులు కాదని సతీష్ రెడ్డిని పత్రిక ముఖంగా తెలియజేయమ నండి చూద్దామని ఆయన అన్నారు. 2009లో టీడీపి పార్టీ తరపునుండి రాజశేఖర్ రెడ్డి మీద పోటీచేసిన సతీష్ రెడ్డి లింగాల గ్రామంలో ప్రచారానికి వెళుతుంటే పోలీసులను అడ్డుపెట్టు కొని రోడ్డుకు అడ్డంగా వైసీపీ నాయకులు వారి కార్యకర్తలు బండ్లు అడ్డుపెట్టి ప్రచారానికి వెళ్లే మాపై రాళ్ల దాడి చేసిన విషయం నిజం కాదని సతీష్ రెడ్డిని చెప్పమనండి అని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పులివెందుల మండలంలోని వైసీపీ నాయకులు కూటమిలోకి చేరుతుంటే పదివేలు ఇచ్చేవారికి పది లక్షలు ఇచ్చి పది లక్షలు ఇచ్చే వారికి కోటి రూపాయలు ఇచ్చి కూటమిలోకి చేర్చుకుంటున్నారని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అంటున్నాడని,వారు మా పార్టీలోకి వచ్చి డబ్బులు తీసుకున్నారని మీరు అంటున్నారు మీ పార్టీలో ఎప్పుడైనా మావాళ్ళు చేరితే మీరు డబ్బులు ఇచ్చే చేర్చుకుంటారా చెప్పండి చూద్దాం రాచమల్లు శివ ప్రసాద్ అని ఎద్దేవా చేశారు. ఇంతవరకు పులివెందులలో పెద్ద ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగాయా మీరు గుండెల మీద చేయి వేసుకొని చెప్పగలరా అని ప్రసాద్ రెడ్డి ని ప్రశ్నించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని మున్సిపల్ ఎన్నిక లను నిర్వహించింది నువ్వు కాదా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం అలాంటిది వైఎస్ కుటుంబ ఓటమిని ఎరగలేదని అంటున్నా రని,వైయస్ కుటుంబంలోనే రాజశేఖర్ రెడ్డి భార్య వాళ్ళ తమ్ముడు వివేకానంద రెడ్డి చాలాసార్లు ఓడిపోవడం జరిగింది, రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి గుర్తుండకపోవచ్చు ఎవరినైనా పూర్వీకులను కనుక్కొని మాట్లాడితే బాగుండు అనేది నా అభిప్రా యం అని అన్నారు. శాంతియుత వాతావరణంలో ఎత్తేసి ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవరెడ్డి,మైసూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాయన పల్లె, అక్కింగుండ్ల ప్రభుత్వ భూమి రిజర్వ్ ఫారెస్ట్ కు వద్దు,పేదలకు పంపిణీ చేయండి.

## భూ కబ్జాదారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమి పేదలకు ఇవ్వాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేలు స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశి నాయన మండలం వరికుంట్ల, నాయనపల్లె, ఆకుల నారాయణపల్లె, సావిశెట్టిపల్లె, అక్కింగుండ్ల, ఇటుకలపాడు, కేశనాయన పల్లె కొట్టాలు గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద రైతులు 750 మందికి సొంత భూములు లేవని తెలిపారు. ఇప్పటికే 200 మందికి పైగా సాగు చేసుకుంటున్న భూమి నుండి గత ప్రభుత్వం అధికార పలుకుబడి కలిగిన కొద్దిమంది పెద్దలు, పేదలను తరిమేసి ఆక్రమించుకొని అవినీతి అధికారులతో రికార్డులలో ఎక్కించుకున్నారని వారి బాధితులందరూ ఈరోజు ధర్నాలో పాల్గొన్నారు. వీరి ధర్నాకి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సంపూర్ణ మద్దతు తెలియజెసి మాట్లాడుతూ... గత రెండు వందల సంవత్సరాలుగా గ్రామాల చరిత్ర ఉందని, ఈ గ్రామాల నిరుపేదలు సొంత భూమి లేక, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, కరువులు వచ్చినప్పుడు వలసలు పోయి ఆరు నెలలు దూర ప్రాంతాలలో పనులు చేసుకుటూ జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరి గ్రామాల రెవెన్యూ ల్యాండ్ ను ఆయా గ్రామాల్లోని ధనిక ఆధిపత్య వర్గాలకు చెందిన భూ బకాసురులు, పక్క జిల్లాల లోని రాజకీయ పలుకుబడి జరిగిన వాళ్లు, తెలంగాణ రాష్ట్రాల వాళ్లు వచ్చి అధికారుల అవినీతిని ఆసరా చేసుకొని 3,500 ఎకరాల భూముల్లో ఒక్కొక్కరు 50 ఎకరాలు, 100 ఎకరాలు, 200 ఎకరాలు, 300 ఎకరాల వరకు రికార్డు ట్యాంపరింగ్ చేసి ఫామ్ హౌస్లు నిర్మించుకొని, చట్ట విరుద్ధంగా అనుభవించుకుంటున్నారని ఆరోపించారు. అడవి జంతువులను పట్టుకొని డిన్నర్లు చేసుకుంటున్నట్లు పలుమార్లు పత్రికల్లో ప్రధాన శీర్షికలుగా రాసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ భూమిలో కొంత భాగం టిడిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. చేయాల్సింది ఇంకా చాలా ఉందని అది చేసినప్పుడే సంపూర్ణ విశ్వాసం ప్రభుత్వానికి వస్తుందని హితవు పలికారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... అక్రమంగా అనర్హులైన భూకబ్జాదారులు పేదలు దున్నుకుంటున్న, భూములను లాక్కుంటున్నారని, గత ప్రభుత్వంలో తిరగబడిన దళితులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని, ప్రభుత్వం మారితే మాకు న్యాయం జరుగుతుంది, మేము దున్నుతున్న భూములు మాకే వస్తాయి అని ఆశపడ్డ దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లకుండా వారికి భూములు పంపిణీ చేయాలని, అరికట్టాలని, కబ్జాదారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ భూములు రిజర్వ్ ఫారెస్టుకు ఇవ్వకూడదని, అలా ఇస్తే పేదలకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం కాశీనాయన మండలం కార్యదర్శి ఎం.పోలయ్య, వరికుంట్ల బాబు, సుబ్బారావు, నాయన పల్లె లక్ష్మయ్య, కే.ఎన్.కొట్టాల కిరణ్, నాయన పల్లె లక్ష్మయ్య, ఆకుల నారాయణ పల్లె పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, 200 మంది భూ బాధితులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటింటి ప్రచారంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల పంచాయితీ బుచ్చంపల్లి గ్రామంలో మరియు ముసలిరెడ్డిపల్లి(పంచాయతీ) ముసలిడిపల్లి గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మరియు కవలకుంట్ల మాజీ సర్పంచ్ అడ్వకేట్ ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు.రాజీవ్ భాషా. మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు. నారాయణ. పీరయ్య. పెరుగు రామయ్య. సుబ్బరాయుడు. తిరుపతయ్య. కోల్లయ్య . కృష్ణారెడ్డి.ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎలక్షన్లకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారంలోకి రావటం జరిగిందని. సూపర్ సిక్స్ పథకాల్లో గత సంవత్సరంలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఇంతకుముందు జగనన్న ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాల కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు ప్రజలం దరూ గమనిస్తున్నారని. ఇప్పుడు బాధ పడుతున్నారని. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం. అభివృద్ధికి తొలి అడుగు అని మళ్ళీ ప్రజల్లోకి కరపత్రాలు తీసుకొని రావడం జరుగుతున్నదని. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయని. విద్యుత్ చార్జీలు పెరిగాయని.విద్య. వైద్యం. వ్యవసాయం. పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు లు అప్పుల పాలై అవస్థలు.పడుతున్నారని. గత ప్రభుత్వంలో రైతులకు మంచి గిట్టుబాటు ధర లు ప్రభుత్వం కల్పించిందని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పుడు అలా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఆయన ఆవేదన వ్యక్తపరచడం జరిగింది.

# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ

## మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరంపట్టణంలోని పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు.హరీష్ బాబు ఆసుపత్రికి ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది అని తెలిపారు.ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద,మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

## అభయ - ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం.

### పుస్తకరచయిత్రి అనితకు శుభా కాంక్షలు తెలిపిన ఏపీ హైకోర్టు న్యాయవాది

ప్రజాభూమి మార్కాపురం.




ప్రముఖ పుస్తక రచయిత్రి అనిత రాసిన "అభయ – ది డెస్టినీ ఆఫ్ యూనివర్స్" పుస్తకావిష్కరణ కార్యక్రమంమార్కాపూర్పట్టణంలోని స్థానిక నెహ్రూ బజారులో గల తన కార్యాలయంలోనిర్వహించడం ఈ జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది,ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తోట సంగమేశ్వర రావు(సంగమ్) హాజరైపుస్తకావిష్కరణ చేశారు..ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాది సంగమేశ్వర రావు మాట్లాడుతూ "అభయ"అనే పదం ధైర్యానికి,నమ్మకానికి ప్రతీక అని తెలిపారు..కేవలం ఒక వ్యక్తి సొంతానికి మాత్రమే పరిమితం కాక ఇతరులకు కూడా ధైర్యాన్ని నమ్మకాన్ని ఇచ్చేటువంటి పదమని పేర్కొన్నారు..విశ్వం మొత్తానికి అభయపూరితమైనటువంటి స్థితిని చేరుకోవడం విశ్వం యొక్క గమ్యమనిసూచించారు..మహిళలు పురోగమన పూర్వక రచనలు చేయడం చాలా అవసరమని, అలా ముందుకు వచ్చిన డాక్టర్ అనిత కి అభినందనలు.తెలియజేస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత అనిత,లెక్చరర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.మార్కెట్ యార్డ్ సమీపంలో స్కూల్ వ్యాన్ బైక్ ఢీ కొట్టుకొని బైక్ పైలివెళున్న ఇద్దరికీ తీవ్ర గాయాలిఅటుగా వెళు తున్న మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు అంబులెన్స్ ఆలస్యం అవ్వడంతో ఆటోలో క్షతగాత్రులని మార్కాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు ఇద్దరు టాటా క్యాపిటల్ మైక్రోఫ్యాన్స్ నందు పనిచేస్తున్న ఉద్యోగులుగా తెలిసింది

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.

ప్రజాభూమి మార్కాపురం



భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన 'గురు వందనం %–% ఛ్చాత్ర అభినందన' కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర మాజీ మంత్రి, హర్యానా రాష్ట్రానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన సత్కారం చేశారు.. అలాగే విద్యార్థులకు అభినందనలు తెలిపి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి దత్తాత్రేయని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. ఏలూరి మాట్లాడుతూ, శాసనసభ, లోకసభ మరియు గవర్నర్ పదవుల్లో ప్రజలకు అహర్నిశలుయు సేవలందించిన బండారు దత్తాత్రేయ గారు రాజకీయ జీవితంలో ఒక అజాతశత్రువుగా, అందరికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. నిత్య ప్రజాసేవకుడిగా నిబద్ధతగల నేతగా ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎస్ వి కే పి కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాలలో పునఃప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సకల నరసింహులు గారు అన్నారు. ఎస్ వి కే పి కళాశాలకు వంశపారంపర్య అధ్యక్షులుగ యక్కలి శ్రీనివాసరావు మరియు యక్కలి కాశీ విశ్వనాథం వ్యవహరిస్తున్నారన్నారు. మార్కాపురంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్ అండ్ సైన్స్ కామర్స్ కళాశాల ( ఎస్.వి.కే.పి కళాశాల)ను కలిసి 1967 లో ప్రారంభించారన్నారు. అప్పటినుంచి ఎస్ వి కే పి కళాశాలలో విద్యనభ్యసించిన కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నతస్థానాలనుఅధిరోహించారన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ ప్రాంతంలోనీ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం కళాశాల కార్యాలయంలోసంప్రదించాలన్నారు

## ఉగ్రాణం భాస్కరమ్మ, కుంట్రపాకం నిరంజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలో ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందిన ఉగ్రాణం భాస్కరమ్మ, కుంట్రపాకం నిరంజన్ మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి చంద్రగిరి లోని వారి స్వగృహాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని... వీరి కుటుంబాలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులుపల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు,గౌస్ బాషా,రూపరామమూర్తి,ఏజిపల్లి బాల, రమేష్ రెడ్డి, ధనంజయ రెడ్డి ,మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,సునీల్,తో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యేని కలిసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

ప్రజాభూమి,తిరుపతి రూరల్,



తెలంగాణ రాష్ట్రం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ రిసార్ట్స్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య .చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కాలె యాదయ్య శాలువాతో సత్కరించారు. సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యేగా నిలిచి దొంగ ఓట్లు నమోదు, తుడా నిధులు గోల్ మాల్ ఇతర అంశాలపై స్పందించిన ఆయన మీ కుటుంబం చేసిన పోరాటాలు మరువలేము అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆకాంక్షిస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.

## సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### -స్వయం సహాయక సంఘాలకు వేలిముద్ర యంత్రాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజలకు సత్వరమే సేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వేలిముద్రల యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలకు సేవలు వేగంగా అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, పురపాలక శాఖా మంత్రి పి.నారాయాణ, శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధునిక సాంకేతికతను అమలు చేస్తున్నారన్నారు. సాంకేతికత ద్వారా కేంద్ర, రాష్ట్ర సేవలను, పథకాలను వేగంగా మహిళలకు అందించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విధానానికి అడుగులు వేస్తోందన్నారు. అందులో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలోని 2680 సంఘాలు ఉండగా 81 ఎస్.ఎల్.ఎఫ్.లకు 66 మంది ఎస్.ఎల్.ఎఫ్.ల నుండి వచ్చిన డిజి లక్ష్మీ సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో 36 మంది డి.జి.లక్ష్మీ లకు సి.యస్.సి.లాగిన్ ఐ.డి. వచ్చిన వారికి మెప్మాకు చెందిన పలు యాప్ లు, అన్ని ప్రభుత్వ పథకాలు ఆన్ లైన్ ద్వారా ప్రజలకు అందజేయాలని ఎన్నికైన సభ్యులకు వేలిముద్రల యంత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, ఋణాల వివరాల లావాదేవీలు అప్పటికి అప్పుడు తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా ప్రభుత్వం అందించిన ఫింగర్ ప్రింట్ డివైజ్ లు ఉపయోగపడుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, సి.యస్.సి. మేనేజర్ పాండురంగయ్య, కేశవ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### -ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ హిందూపురం నియోజక వర్గ నాయకులు షబ్బీర్, గంగప్పలు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు జర్నలిస్టులు రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన తెలిపి, రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుదీర్ఘకారంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీఓ తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల అవార్డులను ప్రదానం చేయడం, రాష్ట్ర కేంద్రంలో వద్ద జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హౌం నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేష్, అంజప్ప, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## 77వ ఆడికృతిక బ్రహ్మోత్సవాల గోడ ప్రతికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

### శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి 77వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి..

ప్రజా భూమి ,చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం పరిధిలోని ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి(పాల్యం కొండ)పై వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 77వ ఆడికృతిక బ్రహ్మోత్సవంగోడపత్రికనుఎమ్మెల్యే పులివర్తి నాని ఆవిష్కరించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఈ.ఓ యువరాణి అధ్యక్షతన,అధికారులు, ప్రజాప్రతినిధులపర్యవేక్షణలోనిర్వహించారు.గోడపత్రిక ఆవిష్కరణలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి,దేవాదాయ శాఖ ఏసి రామకృష్ణారెడ్డి,తహశీల్దార్ సంతోష్ సాయి,పాకాల సీ.ఐ సుదర్శన్ ప్రసాద్,డి.ఎల్.పి.ఓ సురేష్ నాయుడు,ఎంపీడీఓ శశిరేఖ,టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజునాయుడు,ఆలయ కమిటీచైర్మన్,కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆగస్టు 13 నుండి 17వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జరిగే ఈ 77వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సొంత మండలంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోనిర్వహిస్తున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిపించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది దైవకార్యం కావడంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పలుసూచనలు ,సలహాలు స్వీకరించి,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ,సంబంధించిన వివిధ శాఖల అధికారులకు సూచించారు.భక్తులకు తాగునీరు, అన్న ప్రసాదం సౌకర్యంకల్పించాలని,ఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలని అన్నారు.ప్రత్యేకంగా వైద్య శిబిరంఏర్పాటుచేయాలిని,పోలీసు యంత్రాంగం ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలుజరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలనిసూచించారు.పార్టీలకు అతీతంగా ఆడుకృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు,మండల స్థాయి అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానికులు,పాల్గొన్నారు.

## మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యం: డాక్టర్ వెంగమ్మ

ప్రజా భూమి,చంద్రగిరి:(తిరుపతి)



స్వామి వివేకానంద 39ఏళ్లు జీవించినా, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని ఇచ్చారని కర్నాటక అకాడెమీ ఆఫ్ ?హయ్యర్ ఎడ్యుకేషన్ ఎస్వీయూ వైస్ చాన్స్ లర్, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బి. వెంగమ్మ తెలిపారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవంలో రెండవ రోజు మహిళలు యువజన సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. లక్ష్యాలను సాధించడానికి ఆత్మవిశ్వాసం ముఖ్యమని అన్నారు. దీనికి పుస్తకాలు ఉండవని, కానీ మనలోనే ఆత్మవిశ్వాసం కలుగజేసుకోవాలని తెలిపారు.నేటి మహిళల జీవన విధానం సమతుల్యంగా సాగాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని అన్నారు. మీలో ఆత్మనిర్భరం కలిగి ఉంటేనే ఆత్మ విశ్వాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మనస్సును పాజిటివ్ ఆలోచనలకు అలవాటు చేయాలని తెలిపారు. మనకు తగిన లక్ష్యాలను ఎంపిక చేసుకుని సాధించాలని, అలవు కాని లక్ష్యాలను ఎంపిక చేసుకోవద్దని అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్టు వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రాణి సదా శివ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని అన్నారు. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తిలు మహిళలు కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ వెంగమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఇంకా వేదకాలం వెలుగులో స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని ఎలా పెంపొందించు కోవాలి అనే అంశంపై ప్రసంగించారు. ఇంకా నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి హృదానందజీ మహరాజ్, రుయా హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. నిర్మల, రామకృష్ణ మిషన్ విజయవాడ సహాయ కార్యదర్శి శితికంఠానందజీ మహరాజ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానకి రామకృష్ణ మిషన్ తిరుపతి కార్యదర్శి సుకృతానందజీ మహరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతో దళిత విద్యుత్ కార్మికుడిను తొలగింపు

ప్రజాభూమి,రామచంద్రాపురం



వైయస్సార్సీపి సానుభూతిపరుడనే నెపంతో ఓ దళిత విద్యుత్ కార్మికుడిని.స్థానిక కూటమి ప్రజాప్రతినిధుల ప్రలోభాలతో విధులు నుండి తొలగించిన వైనం.బాధితుడి కథనం మేరకు తాను రామచంద్రపురం మండలంలోని చల్లావారి పల్లి గ్రామానికి చెందిన కె. ప్రతాప్,స్థానిక 33/కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వెంకట్రామాపురంలో, కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా నియామకమై,షిఫ్ట్ ఆపరేటర్ గా గత 5 సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని.అయితే కొన్ని రోజుల క్రితం పై అధికారుల తనను విధుల నుంచి తొలగించారని, తనపై రాజకీయ కక్షతో నిరాధారమైన ఆరోపణలు చేసి తనను విధులనుండి తొలగించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు నెలరోజుల క్రితం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశానని,అయినా ఫలితం లేకపోయిందని,ఇప్పటికైనా తనపై ఆరోపణలు పరిశీలించి తనకు తగిన న్యాయం చేయాలని.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితుడు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. బాధితుడుతో పాటు విద్యుత్ కార్మిక సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్, తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, ట్రెజరర్ ఏ. రాజు, పుత్తూరు డివిజన్ నాయకులు మునిరామా, తదితరులు పాల్గొన్నారు.

## క్లిస్టర్ స్థాయి సైన్స్,మ్యాథ్స్, సోషల్ సైన్స్,కంప్యూటర్ ఎగ్జిబిషన్లో సత్తా చాటిన జెఎన్వి ప్రకాశం విద్యార్థి దినేష్.

ప్రజాభూమి,మార్కాపురం,




మార్కాపురం హైదరాబాద్ లో క్లిస్టర్ స్థాయి సైన్స్ మ్యాథ్స్,సోషల్ సైన్స్ కంప్యూటర్ ఎగ్జిబిషన్ వరంగల్ లోని జవహర్ నవోదయ విద్యాలయంలో 29-07-2025 నుండి 30-07-2025 వరకు జరిగింది.. హైదరాబాద్ క్లస్టర్ నుండి 22 జే ఎన్ వి కొత్త ఆలోచనలతో పాల్గొన్నాయి. జేఎన్వి ప్రకాశం 2 కలుజవ్వలపాడు నుండి 11వ తరగతికి చెందిన మాస్టర్ ఎచ్చ దినేష్ రవాణా,కమ్యూనికేషన్ అంశం మీద అందుల కోసం మోడల్ స్మార్ట్ స్టిక్కర్తో పాల్గొన్నారు.ఈ కొత్త ఆలోచన ప్రదర్శనలో చాలా మందిని ఆకర్షించింది..మాస్టర్ దినేష్ స్మాట్ స్టిక్కర్ను తయారు చేయడానికి సాఫ్ట్వేర్ ప్రోగ్రామింగ్ను ఉపయోగించారు..ఈ పరికరం చౌకైనదని,పేద అంధులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన వ్యక్తం చేశారు.ఈ ఆలోచనను ప్రజలు అభినందించారు మరియు అతను హైదరాబాద్ క్లస్టర్లో మొదటి స్థానాన్ని గెలుచుకున్నాడు.దినేష్ ను శివప్రసాద్,రాము కంప్యూటర్ ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేశారు. మొదటి బహుమతి పొందిన ఎచ్చ దినేష్ ను ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641,
Cell :9110780469/ 9502116677